# ‘తానా’ నూతన కార్యవర్గ ఎన్నికల నోటిఫికేషన్ గడువు నేటితో పూర్తి

షికాగో, ఫిబ్రవరి 20 : తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) 2009–11 సంవత్సరాలకు గానూ నూతన కార్యవర్గ ఎన్నిక కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ గడువు శుక్రవారంతో పూర్తికానున్నది. దరఖాస్తు చేసిన అభ్యర్థుల నుంచి 27వ తేదీ లోపు తుది జాబితాను ప్రకటిస్తామని ఎన్నికల కమిటి అధ్యక్షులు డాక్టర్ కట్టమంచి ఉమాపతి రెడ్డి వెల్లడించారు.

‘తానా’ సంస్థ 2009–11 సంవత్సరాలకు నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహిస్తున్నది. షికాగోలో రోజ్‌మాంట్‌లో ‘తానా’ నిర్వహించనున్న ద్వైవార్షిక సమావేశాలలో ఈ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరిస్తుంది. ప్రస్తుతం తాత్కాలిక అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న జయరామ్ కోమటి కూడా జులై 4వ తేదీ నుంచి సంపూర్ణ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరిస్తారు.